క్లుప్తంగా

అమ్మవారి సన్నిధిలో వైభవంగా హోమాలు



శ్రీదేవి అమ్మవారి సన్నిధిలో రుద్ర హోమం నిర్వహిస్తున్న పండితులు

అమలాపురం టౌన్: స్థానిక శ్రీదేవి మార్కెట్ వద్ద ఉన్న ఆలయంలో శ్రీదేవి అమ్మవారి జన్మ దిన వార్షిక మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రుద్ర, సర్వమంగళ, రెండో మహా విద్యా తారా దేవి, లక్ష్మీగణపతి, మహా లక్ష్మి హోమాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి కుంకుమ పూజలు చేశారు.ఉత్సవ కమిటీ చైర్మన్ గంగాబత్తుల రాంబాబు ఆధ్వ ర్యంలో జరుగుతున్న ఈ మహోత్సవాలను బ్రహ్మశ్రీ భళ్లమూడి దివాకరశాస్త్రి పర్యవేక్షిస్తు న్నారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మ వారిని దర్శించుకున్నారు.

నేడు ముమ్మిడివరంలో గడప గడపకూ..

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పం చాయతీ 16 వార్డులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కు మార్ తెలిపారు. ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులతో పాటు సచివా లయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

లక్ష్మీగణపతికి మున్సిపల్ చైర్‌పర్సన్ పూజలు



లక్ష్మీగణపతి స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు

అమలాపురం టౌన్: స్థానిక రావులచెరువు వద్ద ఉన్న శ్రీలక్ష్మీగణపతి స్వామి ఆలయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి దంపతులు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక గడియారం స్తంభం సెంటరులోని లక్ష్మీగణపతి స్వామి ఆలయం 28వ వార్షికోత్సవాలు వైభవంగా జరిగాయి. అభిషేకాలు, హోమాలు, గరిక పూజ, సంకష్ట హర చతుర్థి పూజలు నిర్వహించారు. వైఎ స్సార్ సీపీ నాయకుడు రెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థినికి అమెరికా తెలుగు అసోసియేషన్ స్కాలర్‌షిప్



స్కాలర్‌షిప్ పొందిన వివేకను అభినందిస్తున్న విద్యానిధి విద్యా సంస్థల యాజమాన్యం

అమలాపురం టౌన్: అమెరికా తెలుగు అసోసి యేషన్ ఆర్థికంగా వెనకబడి విద్యలో ముందం జలో ఉన్న విద్యార్థులను స్కాలర్‌షిప్‌లతో ప్రోత్సహిస్తోంది. పదో తరగతిలో 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించి ప్రస్తుతం విద్యానిధి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువు తున్న వివేకకు రెండేళ్లకు గాను స్కాలర్‌షిప్‌గా 258 డాలర్లను మంజూరు చేసింది. ప్రథమ సంవత్సరానికి 129 డాలర్లను విద్యార్థినికి గురువారం అందజేసింది. విద్యానిధి విద్యా సంస్థల చైర్మన్ ఏబీ నాయుడు, కరస్పాండెంట్ ఆకుల శ్యామల మహాలక్ష్మి, ప్రిన్సిపాల్ బి.సు దీర్‌బాబులు విద్యార్థినిని అభినందించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



భీమనపల్లిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో థామస్

ఉప్పలగుప్తం: మండలంలోని జగనన్న లేఅవు ట్‌లో నిర్మిస్తున్న గృహనిర్మాణాలను వేగవం తం చేయాలని డీఎల్‌డీవో కె.విజయథామస్ అన్నారు. భీమనపల్లి పంచాయితీ పరిధిలోజగ నన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను గురువారం ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో నిర్మాణదారుడికి ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం అవస రమైన అందివ్వాలని అధికారులకు సూచిం చారు. అనంతరం గొల్లవిల్లి సీఎస్ఎం, ఎమ్ఎ స్ఎస్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్ర మంలో హౌసింగ్ ఏఈ సుంకర రాంబాబు, ఏవో ఎమ్ఎల్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా మహా శివరాత్రి ఉత్సవాలు

- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు
- మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు



వీరేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై జరుగుతున్న సమావేశం

ఐ పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయం లో ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే మహాశివ రాత్రి మహోత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పెన్మెత్స వాసురాజు చెప్పారు. గురువారం శివరాత్రి ఏర్పా ట్లపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు, వృద్ధులు, విక లాంగులకు ప్రత్యేక క్యూలైన్లు, పిల్లలకు పాల సర ఫరా తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శివరాత్రి రోజు తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, శూలాల సంబరం, ధూపసేవ, అఖండ దీపా రాధన, జ్యోతిర్లింగార్చన నిత్యకల్యాణం, చివ రిరోజు బాణసంచా కాల్పులు, తెప్పోత్సవం నిర్వ హిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలే రాజబాబు, రాయపురెడ్డి మాణిక్యాలరావు, యన మండ్ర సత్యసీతారామశర్మ, దండు వీరభద్రరాజు, కొలిశెట్టి గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న బేడా మండపంపై ఆవు, దూడల విగ్రహాలు

అమలాపురం టౌన్: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం బేడా మండపంపై భక్తులు కామధేను వుగా కొలిచే ఆవు, దూడ విగ్రహాలను క్రేన్ సహా యంతో అమర్చారు. ఆలయంలో భక్తులకు కామధేను దర్శనం ఏర్పాటుచేశారు. భక్తుల సహకా రంతో ఆలయ గాలిగోపురంలో ఎరుపు రంగు గ్రానైట్ రాళ్లు నిర్మిస్తున్నారు. ఈ పనులన్నీ మూడు రోజుల్లో పూర్తవుతాయని ఆలయ చైర్‌పర్సన్ దూడల వెంకట వీరీతాదేవి తెలిపారు. కార్యక్రమం లో ఈవో దూనబోయిన సాయిబాబు, పట్టణ వైఎస్సార్ సీపీ యువజన కమిటీ అధ్యక్షుడు దూడల ఫణి పాల్గొన్నారు.



ఆలయం బేడా మండపంపై ఆవు విగ్రహాన్ని క్రేన్ సాయంతో అమర్చుతున్న దృశ్యం

ఆక్వాసాగులో శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి

ఎంపెడా సదస్సులో పలువురు వక్తలు



ఆక్వా సదస్సులో మాట్లాడుతున్న ఆర్ఏఓ మునిస్వామి

యానాం: ఆక్వాసాగులో రైతులు యాంటీ బయో టిక్స్ వాడకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అంతర్జాతీయ స్థాయిలో మన ఉత్పత్తులకు మార్కెట్ బాగుంటుందని పలువురు వక్తలు పేర్కొ న్నారు. గురువారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియం లో ది మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్టు డెవలప్‌మెంట్ అథారిటీ(ఎంపెడా) భీమవరం సబ్‌రీజినల్ డివి జన్ ఆధ్వర్యంలో ×బెటర్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్ అండ్ డైవర్సిఫికేషన్ ఇన్ ఆక్వాకల్చర్× అనే అంశం పై ఆక్వారైతుల సదస్సును నిర్వహించారు. ఆర్ఏఓ మునిస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆక్వా రంగం ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభ్యమవుతుందని, ఈ రం గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉం దన్నారు. ఎంపెడా రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఎ.జ యబాల్ మాట్లాడుతూ యానాంలోని రైతులంతా సొసైటీలుగా ఏర్పడితే ప్రభుత్వం నుంచి సబ్సి డీలు, నైపుణ్య శిక్షణ దక్కుతాయని చెప్పారు. కార్య క్రమంలో యానాం చాంబర్ ఆఫ్ కామర్స్, ఆక్వా ఫార్మర్స్ అధ్యక్షుడు ఈలప్రోలు విష్ణువర్ధనరావు, ఎంపెడా డీడీ హక్కిమ్, స్టేట్ ఫిషరీస్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ పి.కోటేశ్వరరావు, సీఈఓ ధరిత్ ఎక్కా, సైంటిఫిక్ ఆఫీసర్ అప్పలనాయుడు, మత్స్య శాఖాధికారి డి.గొంతియ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు సత్కారం



ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించిన దృశ్యం

ముమ్మిడివరం: ఇటీవల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన స్థానిక హెల్దీలైఫ్ జిమ్ క్రీడాకారు లను గురువారం సత్కరించారు. దొమ్మేటి వేణుసా గర్, వాసంశెట్టి లవకుమార్, క్రీడాకారిణి మట్టా శ్రేయ రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే ఇటీవల జరిగిన పవర్‌లిఫ్టింగ్ పోటీలలో 15 మంది క్రీడాకా రులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. ఆయా క్రీడాకారులందరినీ ప్రముఖ వైద్యులు శివ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది టి.నాగరాజారావు, కామేశ్వరరావు, నలమాటి కిరణ్, ఆచంట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



పత్తిగొంది ఆలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న దృశ్యం

తాళ్లరేవు: పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో పునర్నిర్మించిన సీతారామాలయంలో విగ్రహ ప్రతి ష్ఠామహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. వేద పండితులు సుదర్శనం వెంకట జనార్దనాచా ర్యుల ఆధ్వర్యంలో శ్రీహనుమాన్, లక్ష్మణ, సీతా సమేత కోదండరాముడు, గణపతి, బాలదుర్గ అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆవుకు తొలి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయంపై భక్తులు బూరెలు వేయగా మహిళలు వాటిని స్వీక రించారు. ఈ సందర్భంగా స్వామివారికి శాంతి కల్యాణం జరిపించారు. ఆలయం వద్ద నిర్వహిం చిన అన్న సమారాధనకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త కుడుపూడి శివ న్నారాయణ, నీలపల్లి గ్రామ సర్పంచ్ చిట్టూరి నాగ మణి, కలికిమూర్తి, దున్నా జనార్దనరావు, పంపన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

తాళ్లరేవు: ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు పురస్కరించుకుని టీడీపీ పార్టీ నాయకులు స్థానిక సామాజిక ఆస్పత్రి ప్రాంగణంలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధూళి పూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీదారుడిపై ఫిర్యాదు

అల్లవరం: మండలంలోని గూడాల గ్రామంలో ప్రజ లకు ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ చేసే నిర్వా హకుడిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఎస్ఎ స్ఎస్ ప్రసాద్‌కు సర్పంచ్ దాకారపు చిరంజీవి గురు వారం ఫిర్యాదు చేశారు. కోడూరుపాడు గ్రామానికి చెందిన ఎండీయూ సిబ్బంది పాటి సింహచలానికి గూడాల గ్రామంలో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేం దుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే సింహాచలం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అతడిని తొలగించి ఆ స్థానంలో కొత్తవారిని నియ మించాలని సర్పంచ్ తన ఫిర్యాదులో కోరారు.

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం



వైఎస్ఆర్ నగర్‌లో ప్రారంభమైన విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు

తాళ్లరేవు: జార్జిపేట గ్రామ పంచాయతీ నంది విగ్రహం సమీపంలోని వైఎస్ఆర్ నగర్‌లో విద్యుత్ సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిం దని సర్పంచ్ పేర్ని ఆదినారాయణ, గ్రామ వైఎ స్సార్ సీపీ కన్వీనర్ రెడ్డి నాగు పేర్కొన్నారు. గురు వారం వైఎస్ఆర్ నగర్‌లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ నెలకొల్పే పనులను ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇచ్చిన నివేశనా స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నా, తరు వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు. ఈ నేప థ్యంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ఆదేశాలతో రూ.8 లక్షల ఖర్చుతో ప్రభుత్వం 23 విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేసి పనులు ప్రారంభించారన్నారు. గ్రామానికి విద్యుత్ వెలుగులు వస్తుండడంపై పలువురు మహి ళలు హర్షం వ్యక్తం చేశారు.

పాదయాత్ర విజయవంతానికి పిలుపు

అమలాపురం టౌన్: రాహుల్ గాంధీ పాదయాత్రకు కొనసాగింపుగా చేయి చేయి కలుపుదాం అనే పిలు పుతో అమలాపురంలో శుక్రవారం నిర్వహించే పాద యాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ సమావేశం విజ్ఞప్తి చేసింది. స్థానిక విం టేజ్ గ్రాండ్‌లో పట్టణ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబి అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన సమా వేశంలో పీసీసీ అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణా రావు, ఏపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ దేవ రపల్లి రాజేంద్రబాబు, పీసీసీ డెలిగేట్ మాచవరపు శివన్నారాయణలు పాదయాత్రపై చర్చించారు.

అనూహ్య బదిలీలతో బెంబేలు

యానాం: యానాం నియోజకవర్గ పరిధిలో వివిధ శాఖల్లో పనిచేసే పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందికి గత కొన్ని రోజులుగా అనూహ్యంగా బదిలీలు జరుగుతుండడంతో ఎవరికెప్పుడు బదిలీ అవుతుందోనని బెంబేలెత్తుతున్నారు. ప్రధానంగా పోలీస్, మున్సిపాలిటీ, రెవెన్యూ, ఐటీఐ, పీఆర్‌టీసీ తదితర శాఖల్లో పనిచేసే అధికారులను వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న పుదుచ్చేరి ప్రాంతానికి బదిలీ చేస్తుండటంతో ఉద్యోగవర్గాల్లో ఆందోళన నెల కొంది. విద్యా సంవత్సరం మధ్యలో బదిలీ చేస్తే తమ పిల్లలను ఏ విద్యాసంస్థలో చేరుస్తామని ప్రశ్ని స్తున్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బదిలీల వేటు పడుతుందన్న చర్చ సర్వత్రా సాగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేసే తమపై ఆగ్ర హావేశాలు తగవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బది లీలలో నిబంధనలు పాటించడం లేదని, ఏళ్ల తర బడి ఒకే శాఖలో తిష్ట వేసినవారిని కదపకుండా రాజ కీయపరమైన సిఫార్సులతో కొంతమంది ఉద్యోగు లను ఇబ్బందిపెట్టడం తగదంటున్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ఉప్పలగుప్తం: మండలంలోని ఎస్.యానాం పీహెచ్ సీలో జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గర్భిణు లకు పౌష్టికాహారం గురువారం పంపిణీ చేశారు. కార్య క్రమంలో వైద్యాధికారులు బి.లోవసుధ, కోఆర్డినేటర్ బీర బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బండారులంక పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు



బండారులంకలో గర్భిణులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

అమలాపురం రూరల్: బండారులంక పీహెచ్‌లో గురువారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికా రులు డాక్టర్ వాసునాయక్, స్వర్ణ కమల ఆధ్వ ర్యంలో 52 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. స్థానిక సత్యసాయి ట్రస్ట్ సభ్యులు గర్భిణులకు భోజనాలను ఏర్పా టుచేశారు. జనాభా నియంత్రణ సంఘం అధ్య క్షుడు ఉప్పుగంటి భాస్కరరావు గర్భిణులకు బిస్కెట్‌లు అందించారు. కార్యక్రమంలో ఎంపీ హెచ్ఓ కాశన శేషబాబు, సూపర్‌వైజర్ అరవ రాధ, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

నేడు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ డ్రిల్

యానాం: నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథా రిటీ ఆదేశాల మేరకు శుక్రవారం యానాంలో మాక్ డ్రిల్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ఏఓ మునిస్వామి గురువారం తెలిపారు. స్థానిక ఇం దిరాగాంధీ మార్కెట్ కాంప్లెక్స్ కేంద్రంగా సాగే మాక్‌డ్రిల్‌లో ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపకదళం, పోలీస్, వైద్య, విద్యుత్, రెవెన్యూ, మత్స్యశాఖ, మున్సిపాలిటీ తదితర కీలకమైన శాఖలు పాల్గొం టాయన్నారు. ఫెర్రీ రహదారి నుంచి ఎంజీబీ హెచ్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పునరావాస శిబిరానికి బాధితుల తరలింపు, జీజీహెచ్‌కు ప్రత్యామ్నాయంగా సీబీఎస్ఈ స్కూల్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దీనిపై ఇప్పటికే ప్రణాళికాబద్ధమైన విధి విధానాలను సిద్ధం చేసి విస్తృత ప్రచారం కల్పించామని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఐ.పోలవరం: మురమళ్ల సబ్‌స్టేషన్ పరిధిలో మర మ్మతుల పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణం గా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అమలాపురం ఏఈ మోకా రవికు మార్ తెలిపారు. మురమళ్ల, కొమరగిరి, కేశనకుర్రు గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే పొన్నాడ



సీఎం జగన్‌ను కలిసిన ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

ముమ్మిడివరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమా ర్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పొన్నాడ వివరించారు. సీఎంను కలిసినవారిలో మాజీ జెడ్పీ చైర్మన్ దున్నా జనార్దనరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెన్మెత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, ఢిల్లీ నారా యణ, నగర పంచాయితీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కు మార్ తదితరులున్నారు.

పాడి పోషణకు పశుగ్రాసం ఎంతో కీలకం




పశు వైద్యశాలలో మొక్కలు నాటుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జైపాల్

అమలాపురం రూరల్: పాడి పోషణలో పశుగ్రాసా నికి ఎంతో ప్రాముఖ్యత ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ జైపాల్ అన్నారు. ఈదరపల్లి పశు వైద్యశాలలో గురువారం ఆయన పశుగ్రాస మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇదే ప్రాంగణంలో ఇందుపల్లికి చెందిన సాయి బాబు సమకూర్చిన 20 కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించడానికి సీఓ4, నేపియర్, పిల్లి పెసర, అలసంద, మొక్కజొన్న వం టి పశుగ్రాసాలు పెంచుతున్నామని చెప్పారు. కార్య క్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ కర్నేడి మూర్తి, సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్.విజయరెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ కావ్య, అంబిక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలంకరణ



సత్తెమ్మ తల్లి జాతరలో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగులు



ముమ్మిడివరం: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందిన సీహెచ్ గున్నేపల్లి సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ చూపరులను విశే షంగా ఆకట్టుకుంటోంది. రాజమహేంద్రవరం రాజరాజేశ్వరి డెకరేషన్, కేశనపల్లి అడబాల నాగే శ్వరరావు బ్రదర్స్‌చే సుమారు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన భారీ సెట్టింగ్స్, విద్యుత్ దీపాలం కరణ భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తుంది. గురువారం డప్పు డమరుకాలు, సన్నాయి మేళాలు, బాజా భజంత్రీల నడుమ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు.

నేడు అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ

ముమ్మిడివరం: మండలంలో కర్రివానిరేవు అగ్ని కుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.20 లక్షలతో నిర్మించిన విజయదుర్గ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠా మహోత్స వాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రాంగణంలో బ్రహ్మశ్రీ కాళ్లకూరి కామేశ్వరశర్మ మంత్రోచ్ఛరణల మధ్య వాస్తు పూజ, బలిహరణం, క్షీరాభిషేకం, నవగ్రహహోమం వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని శుక్రవారం ప్రతిష్ఠించను న్నారు. అనంతరం పోతాబత్తుల వీరవెంకట సత్య నారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న దాన సంతర్పణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అదనపు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



తాళ్లరేవు సీహెచ్‌సీలో అదనపు వైద్య సేవలను ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ, శిరీష తదితరులు

తాళ్లరేవు: స్థానిక సామాజిక ఆస్పత్రిలో అధునాతన మెదడు, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధిం చి పరీక్షలు, వైద్య సేవలను అందుబాటులోకి తీసు కొచ్చారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీహెచ్‌సీ డైరెక్టర్ అద్దంకి లక్ష్మీనారాయణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ శిరీష కోరారు. ఆయా పరీక్షలకు సంబంధించిన ఎంఓయూను సంబంధిత సంస్థతో చేసుకున్నామని చెప్పారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సహకారంతో ఆయా సేవలు సాకారమయ్యాయని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కామనగరువు సర్పంచ్‌కు సత్కారం



అరుణకుమారి దంపతులను సత్కరిస్తున్న జెడ్పీటీసీ శ్రీహరిరామ్‌గోపాల్ తదితరులు

అమలాపురం రూరల్: జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా కలె క్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన కామనగరువు సర్పంచ్, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షు రాలు నక్కా అరుణకుమారి దంపతులను గురు వారం సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పందిరి హరిరామ్‌గోపాల్, ఉపసర్పంచ్ రాజులపూడి భాస్క రరావు తదితరులు మాట్లాడుతూ సర్పంచ్ అరుణ కుమారి గ్రామాభివృద్ధితో పాటు మండల అభివృ ద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నక్కా రాజారత్నవేణి, పోనకాల గణేష్, పందిరి విజయ, రావూరి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



చొల్లంగిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీదేవి తదితరులు

తాళ్లరేవు: దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల ట్రస్టుబోర్డు సభ్యుల నియామకాల్లో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఒకరికి స్థానం కల్పిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి సంఘీయులు గురువారం క్షీరాభిషేకం చేశారు. మం డల పరిధిలోని చొల్లంగి నందిబొమ్మ వద్ద వైఎస్సార్ సీపీ నాయకురాలు, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాపవరపు శ్రీదేవి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో అనేకమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ ఆలయ వ్యవస్థలో అర్చకులతోపాటు నాయీ బ్రాహ్మణులకు విడదీయరాని సంబంధం ఉందని, గత పాలకులు ఏనాడూ నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యం ఇవ్వలే దన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ పాలకమండళ్లలో నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించడం అభినంద నీయమన్నారు. తమ జాతిని కించపరుస్తూ పలికే మాటలపై సైతం నిషేధం విధించిన ఘనత సీఎంకే దక్కుతుందని, తాము సీఎంకు జీవితాంతం రుణ పడి ఉంటామన్నారు. గ్రామ ఉపసర్పంచ్ స్వర్ణ రాజు, సంఘ సభ్యులు వాడపర్తి ఆంజనేయులు, అచ్చారావు, రమేష్, గురజా సత్యన్నారాయణ, సూరిబాబు, అచ్చిరాజు, సత్తియ్య, రాయవరపు దేవరాజు పాల్గొన్నారు.